
# ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలకు బీజం.. పంచ సూత్ర పథకం




గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

## అక్టోబర్ 21 తరువాయి

86. పంచసూత్రాల పథకం గురించి కింది వాక్యాలను పరిశీలించండి.
1. తెలంగాణ ప్రాంతంలో నాన్ గెజిటెడ్ ఉద్యోగాలకు, తహసీల్దార్, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, జూనియర్ ఇంజినీర్ల పదవులకు ముల్కీ నిబంధనలు వర్తిస్తాయి
2. సచివాలయం వంటి సమ్మిళిత కార్యాలయాల్లో (అన్ని ప్రాంతాల ఉద్యోగులు ఉండే కార్యాలయాల్లో) నాన్ గెజిటెడ్ పోస్టులకు ప్రత్యక్ష నియామకం సందర్భంలో ప్రతి మూడు ఖాళీల్లో రెండో ఖాళీకి అనువర్తింపజేశారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

**వివరణ :** పంచ సూత్రాల పథకం (1972, నవంబర్ 27) సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నాటి నుంచి పలు దఫాలుగా నేతలతో చర్చించిన నాటి ప్రధాని ఇందిరాగాంధీ రెండు ప్రాంతాల్లో ప్రజలను సంతృప్తి పరచాలనే ఉద్దేశంతో 1972, నవంబర్ 27న పంచసూత్రాల పథకాన్ని లోక్‌సభలో ప్రకటించారు.
1. తెలంగాణ ప్రాంతంలో నాన్ గెజిటెడ్ ఉద్యోగాలకు, తహసీల్దార్, సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లు, జూనియర్ ఇంజినీర్ పదవులకు ముల్కీ నిబంధనలు వర్తిస్తాయి.
2. సచివాలయం వంటి సమ్మిళిత కార్యాలయాల్లో నాన్ గెజిటెడ్ పోస్టులకు ప్రత్యక్ష నియామకం సందర్భంలో ప్రతిమూడు ఖాళీల్లో రెండో ఖాళీకి అనువర్తింపచేశారు.
3. ఆంధ్ర – తెలంగాణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఉద్యోగుల ప్రమోషన్లకు తగిన అవకాశాలు కల్పించేందుకు వీలుగా ప్రథమ లేదా ద్వితీయ గెజిటెడ్ స్థాయి వరకు వివిధ సర్వీసులు కేడర్లు ప్రాంతీయం చేశారు. అఖిల భారత సర్వీసులకు ఈ పద్ధతి వర్తించదు.
4. జంటనగరాల్లో తెలంగాణ విద్యార్థులకు ప్రస్తుతం లభిస్తున్న సాంకేతిక, వృత్తి విద్యలతో సహా విద్యా సౌకర్యాలకు ఎలాంటి హాని కలిగించలేదు. ఈ సౌకర్యాలు తగిన విధంగా విస్తృతం చేశారు. ఈ అదనపు సౌకర్యాలు మాత్రం నివాస ప్రాతిపదికన గల నిషేధాలకు లోబడి ఉండవు.
5. హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలకు ఉమ్మడి పోలీసు బలగం ఉంటుంది. దీనికి సంబంధించి వివరాలు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి రూపొందిస్తారు. విద్యారంగంలో వసతులు కల్పించి హైదరాబాద్ నగరంలో సీట్ల సంఖ్యను పెంచడం ద్వారా కొత్త సీట్లను తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చేసింది. ఉద్యోగాల్లో గెజిటెడ్ స్థాయిల పోస్టుల వరకు ప్రాంతీయకరణ ద్వారా చూసి ఏ ప్రాంత ఉద్యోగులు ఆ ప్రాంతానికి చెందేలా చేయడంతో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగాల్లో తెలంగాణ వారు చేరే అవకాశం లభించింది.

**నోట్ :** ఈ పంచసూత్ర పథకం ఇరు ప్రాంతాల ప్రజలను సంతృప్తి పరచకపోగా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలకు దారి చూపింది.

87. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 1972, ఫిబ్రవరి 14న ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన హైకోర్టు ఫుల్‌బెంచ్, ముల్కీ నిబంధనలు చెల్లవని తీర్పు ఇచ్చారు
2. హైకోర్టు ఫుల్ బెంచ్‌లో ఉన్న జడ్జీలు : జస్టిస్ ఓబుల్ రెడ్డి, జస్టిస్ ఏడీవీ రెడ్డి, జస్టిస్ శ్రీరాములు, జస్టిస్ కొండయ్య, జస్టిస్ కొండా మాధవరెడ్డి
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

**వివరణ :**
- ముల్కీ నిబంధనలపై హైకోర్టు ఫుల్‌బెంచ్ మెజారిటీ తీర్పు–1972, ఫిబ్రవరి 14న, ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన హైకోర్టులో ఫుల్ బెంచ్ 'ముల్కీ నిబంధనలు చెల్లవు' అని 4–1 మెజారిటీతో తీర్పు ఇచ్చారు.
- తీర్పు సారాంశం : హైకోర్టు ఫుల్‌బెంచ్‌లో ఉన్న జడ్జీలు : జస్టిస్ ఓబుల్ రెడ్డి, జస్టిస్ ఏడీవీ రెడ్డి, జస్టిస్ శ్రీరాములు, జస్టిస్ కొండయ్య, జస్టిస్ కొండా మాధవరెడ్డి

88. కింది వాక్యాలను పరిశీలించండి.
1. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా ముల్కీ నిబంధనలపై విచారణ చేసి ముల్కీ నిబంధనలు రాజ్యాంగ విరుద్ధం అనే తీర్పు ఇచ్చారు
2. జీవో 36 చట్టబద్ధతను సవాలు చేస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద సచివాలయ ఉద్యోగులు ఫిబ్రవరి 17న సుప్రీంకోర్టు రిట్ పిటీషన్ దాఖలు చేశారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

**వివరణ :**
- ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు 1969, మార్చి 28న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా ముల్కీ నిబంధనలపై విచారణ చేసి ముల్కీ నిబంధనలు రాజ్యాంగ విరుద్ధం అని తీర్పునిచ్చారు.
- జీవో 36 చట్టబద్ధతను సవాలు చేస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద సచివాలయ ఉద్యోగి ఏపీఎస్ నరసింహారావు, ఇతర 54 మంది ఉద్యోగులు ఫిబ్రవరి 17న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.
- దీనిపై ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారించి పైవిధంగా తీర్పును ఇచ్చింది.
- మహ్మద్ హిదయతుల్లా తీర్పు సారాంశం : రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(3) ప్రకారం నివాస అర్హతల నిబంధనలు రాష్ట్రానికి పూర్తిగా వర్తిస్తాయి.
- కానీ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకు వర్తించదు కొన్ని జిల్లాలకు, కొన్ని ప్రాంతాలకు, తాలుకాలకు, పట్టణాలకు మాత్రమే నివాస అర్హత నిబంధనలు వర్తింపచేయడం రాజ్యాంగ నిర్మాతల లక్ష్యం కాదని పేర్కొంటూ అందువల్ల తెలంగాణ ప్రాంతానికి చెందిన ముల్కీ నిబంధనలు, జీవో నం 36 చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

89. జగిత్యాల జైత్రయాత్ర సభలో వెలువడిన నినాదాల్లో ఏది సరైనది?
1. భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడండి. దున్నేవాడికే భూమి చెందాలి
2. నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి. పోలీసు క్యాంపులు ఎత్తివేయాలి
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

**వివరణ :**
- జగిత్యాల జైత్రయాత్ర సభలో వెలువడిన నినాదాలు : 'భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడండి', 'దున్నేవాడికే భూమి చెందాలి', 'వ్యవసాయ విప్లవం విజయవంతం కావాలి', 'నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి', 'పోలీసు క్యాంపులు ఎత్తివేయాలి', 'చారు మజుందార్, పోశెట్టి, లక్ష్మీరాజ్యం అమర్ హై', 'భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించండి'.
- జగిత్యాల పట్టణంలో జరిగే ఈ సభ జరగకుండా భూస్వాములు, పోలీసులు కుట్రపన్నినప్పటికీ విజయవంతంగా నిర్వహించారు.

90. గజల్ గురించి కింది వాక్యాలను పరిశీలించండి.
1. సినారె తెలుగు గజల్స్, గదిలో సముద్రం, సినారె గజల్స్ అనే సంకలనాలతో పాటు వారి ఇతర గ్రంథాలతో కలిపి దాదాపు 200కు పైగా గజల్స్‌ను రచించాడు
2. ఉర్దూ భాషలో మొదటిగా గజల్స్ రచించిన వారు షావలి ఉల్లాఖాన్
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : డి

**వివరణ :** సినారె తెలుగు గజల్స్
- గదిలో సముద్రం, సినారె గజల్స్ అనే సంకలనాలతో పాటు వారి ఇతర గ్రంథాలతో కలిపి దాదాపు 200కు పైగా గజల్స్‌ను రచించాడు.
- గజల్ అంటే ప్రేమ లేదా ప్రేమికులు అని అర్థం. గజల్ శృంగార రసాత్మకమైన భావ కవిత. ఉర్దూ భాషలో మొదటగా గజల్స్‌ను రచించిన వాడు షావలి ఉల్లాఖాన్.
- గజల్స్ మొదటి చరణాన్ని 'మత్లా' అంటారు. ఆఖరి చరణాన్ని మక్తా అంటారు. గజల్స్‌లో కనిపించేది విప్రలంబ శృంగారం, గజల్స్ రెండు రకాలు ఉంటాయి అవి హక్కీ, మజాజీ. హక్కీ అంటే నాయికా, నాయికల లౌకిక ప్రేమ. మజాజీ అంటే భగవంతుని మీద ఉన్న అలౌకిక ప్రేమ.

91. జైఆంధ్ర ఉద్యమం సమయంలో ఏర్పడిన సంఘం?
1. జై ఆంధ్రఫ్రంట్ 2. ప్రజాపరిషత్
3. ఆంధ్రసేన
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 2, 3 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : డి

**వివరణ :** జై ఆంధ్ర ఉద్యమ సమయంలో ఏర్పడిన సంఘాలు
1. జై ఆంధ్రఫ్రంట్ 2. ప్రజాపరిషత్
3. ఆంధ్రసేన

92. కింది వాక్యాలను పరిశీలించండి.
1. ఆర్టికల్ 371 (ఇ) : ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యలో సమానమైన అవకాశాలు కల్పించడం కోసం అవసరమైన ఉత్తర్వులను రాష్ట్రపతి జారీ చేస్తారు
2. ఆర్టికల్ 371 (డి) : ఆంధ్రప్రదేశ్‌లో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటుకు పార్లమెంట్ చట్టం చేస్తుంది
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : డి

**వివరణ :**
- 1973, డిసెంబర్ 12న ఆరు సూత్రాల పథకానికి రాజ్యాంగ భద్రత కల్పించడానికి 32వ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.
- 1973, డిసెంబర్ 23న 32వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం ఆమోదించింది. 32వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలో కింది మార్పులు జరిగాయి.
- ఆర్టికల్ 371 (డి), 371 (ఇ) నిబంధనలు కొత్తగా పొందుపరిచారు.
- **ఆర్టికల్ 371 (డి) :** ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యలో సమానమైన అవకాశాలు కల్పించడం కోసం అవసరమైన ఉత్తర్వులను రాష్ట్రపతి జారీ చేస్తారు.
- **ఆర్టికల్ 371 (ఇ) :** ఆంధ్రప్రదేశ్‌లో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటుకు పార్లమెంట్ చట్టం చేస్తుంది.

93. ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ రూల్స్ – 1959ను భారత పార్లమెంట్ రూపొందించింది. ఈ రూల్స్ ప్రకారం
1. హైదరాబాద్‌లో శాఖాధిపతులు, సెక్రటేరియట్‌లోని ప్రతి 3 ఉద్యోగాల్లో ఒక ఉద్యోగం తెలంగాణ స్థానికులకు కేటాయించాలి. మిగతా 2/3వ వంతు ఉద్యోగాలను ఓపెన్ కేటగిరీగా పరిగణించాలి
2. తెలంగాణ జిల్లాల్లోని జిల్లా స్థాయి ఉద్యోగాలన్నీ స్థానికులకే కేటాయించాలి
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

**వివరణ :** ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ రూల్స్ – 1959ను భారత పార్లమెంట్ రూపొందించింది. ఈ రూల్స్ ప్రకారం
1. హైదరాబాద్‌లో శాఖాధిపతులు, సెక్రటేరియట్‌లోని ప్రతి 3 ఉద్యోగాల్లో ఒక ఉద్యోగం తెలంగాణ స్థానికులకు కేటాయించాలి. మిగతా 2/3వ వంతు ఉద్యోగాలను ఓపెన్ కేటగిరీగా పరిగణించాలి
2. తెలంగాణ జిల్లాల్లోని జిల్లా స్థాయి ఉద్యోగాలన్నీ స్థానికులకే కేటాయించాలి
3. కార్పొరేషన్, బోర్డులు నిర్వహించుకునే ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్స్ మినహాయించబడతాయి. తెలంగాణ ప్రాంతంలో కంటోన్మెంట్ బోర్డు మినహాయించబడింది.
4. ముల్కీగా పరిగణించబడాలంటే 15 సంవత్సరాలుగా స్థానికంగా నివాసం ఉంటున్నట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. ఈ ధ్రువపత్రాన్ని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జారీ చేస్తారు. గెజిటెడ్ ఉద్యోగాలకు ఈ నిబంధన వర్తించదు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో నివాస అర్హత నుంచి మినహాయింపు ఇవ్వవచ్చు.



దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

## విద్య, ఉద్యోగ సమాచారం

### హైదరాబాద్ ఆర్‌సీఐలో...

హైదరాబాద్‌లోని డీఆర్‌డీవోకు చెందిన రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్‌సీఐ)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 22
- పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్, జేఆర్ఎఫ్
- విభాగాలు: ఈసీఈ, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, సీఎస్, కెమికల్ తదితరాలు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 26
- వెబ్‌సైట్: https://www.drdo.gov.in

### టీఐఎఫ్ఆర్‌లో...

హైదరాబాద్‌లోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: మెడికల్ ఆఫీసర్, ప్రాజెక్ట్ నర్స్, ప్రాజెక్ట్ క్లర్క్, ప్రాజెక్ట్ సైంటిఫిక్ అసిస్టెంట్, పార్ట్ టైం సైకాలజిస్ట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 8
- వెబ్‌సైట్: https://recruitment.tifrh.res.in

### ఎయిర్ ఇండియాలో...

ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 142
- పోస్టులు: హ్యాండీమ్యాన్ (మేల్), యుటిలిటీ ఏజెంట్ కమ్ ర్యాంప్ డ్రైవర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 31
- వెబ్‌సైట్: http://www.aiasl.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్: పాలిటీ, సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# మండల్ కమిషన్ గుర్తించిన వెనుకబడిన కులాల సంఖ్య?




1. భారత రాజ్యాంగ ప్రవేశికలో మొదట్లో 'సర్వసత్తాక, ప్రజాస్వామిక, గణతంత్ర రాజ్యంగా' ప్రకటించారు. తర్వాత 'సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాసామ్య, గణతంత్ర రాజ్యంగా' మార్చారు. అది ఏ సవరణ ద్వారా చేశారు?
1) 44వ సవరణ 2) 46వ సవరణ
3) 38వ సవరణ 4) 42వ సవరణ
2. రాజ్యాంగ ప్రవేశిక ఔన్నత్యంపై వ్యాఖ్యానిస్తూ 'వాస్తవానికి ఇది జీవన విధానం, ఇందులో నిక్షిప్తమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేవి ఒకదానితో మరొకటి విడదీయలేనంతగా పెనవేసుకొని ఉండే జీవన నియమాలుగా గుర్తించబడ్డాయి' అని ఎవరన్నారు?
1) డా.బీఆర్ అంబేద్కర్
2) సర్దార్ పటేల్
3) ఎంకే గాంధీ
4) జవహర్‌లాల్ నెహ్రూ
3. గణతంత్ర దినానికి జనవరి 26ను మాత్రమే ఎందుకు ఎంపిక చేశారు?
1) సుభాష్ చంద్రబోస్ జన్మదినానికి గుర్తుగా
2) ఆరోజు శుభదినం కావడం
3) 1930లో అదే రోజున ఐఎన్‌సీ లాహోర్ సమావేశంలో పూర్ణ స్వరాజ్ ప్రకటనకు గుర్తుగా
4) మొదటి ఇండోనేషియన్ అధ్యక్షుడైన సుఖర్ణో భారత గణతంత్ర దినోత్సవంలో పాల్గొనే రాకను పురస్కరించుకొని
4. రాజ్యాంగంలోని 52వ నిబంధన దేన్ని గురించి తెలియజేస్తుంది?
1) మంత్రి మండలి గురించి
2) రాష్ట్రాల గవర్నర్లను గురించి
3) రాష్ట్రపతి గురించి
4) ప్రధానమంత్రి గురించి
5. భారత రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్లో కేంద్ర–రాష్ట్రాల మధ్య శాసనాధికారాల విభజన ప్రస్తావన ఉంది?
1) తొమ్మిదో షెడ్యూల్లో
2) పదో షెడ్యూల్లో
3) ఏడో షెడ్యూల్లో
4) ఎనిమిదో షెడ్యూల్లో
6. లోక్‌సభ, కొన్ని రాష్ట్రాల్లోని శాసనసభలకు ఆంగ్లో–ఇండియన్లను నామ నిర్దేశం చేయడాన్ని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా నిరోధించారు?
1) 103వ రాజ్యాంగ సవరణ
2) 104వ రాజ్యాంగ సవరణ
3) 101వ రాజ్యాంగ సవరణ
4) 102వ రాజ్యాంగ సవరణ
7. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఎవరి హయాంలో ఏర్పాటు చేశారు?
1) పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు
2) వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు
3) ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు
4) రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు
8. రాజ్యాంగ ప్రవేశిక కింది నియమాల్లో మిగతా వాటికంటే దేనికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది?
1) న్యాయం 2) స్వేచ్ఛ
3) సమానత్వం 4) సౌభ్రాతృత్వం
9. 2019లో జరిగిన 17వ లోక్‌సభ ఎన్నికల్లో ఏ రెండు రాజకీయ పార్టీలు ఒక్కొక్కటి సమానంగా 22 సీట్లు గెలుచుకున్నాయి?
1) అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ
2) అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం
3) శివసేన, బిజు జనతాదళ్
4) ద్రవిడ మున్నేట్ర కజగం, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ
10. పౌరుల డిజిటల్ సాధికారత 'డిజిటల్ ఇండియా' కార్యక్రమం ముఖ్యమైన లక్ష్యం కాదు?
1) విశ్వవ్యాప్తంగా ప్రాప్యత చేయగల డిజిటల్ వనరులు
2) 2025 నాటికి హిందీ భాషలో డిజిటల్ వనరుల లభ్యత
3) ప్రభుత్వ పత్రాలు/ధ్రువ పత్రాలను పౌరులు భౌతికంగా సమర్పించాల్సిన అవసరం లేదు
4) యూనివర్సల్ డిజిటల్ అక్షరాస్యత
11. 17వ లోక్‌సభలో మహిళా సభ్యుల ప్రాతినిధ్యం అధికంగా ఉన్న రాష్ట్రాలు ఏవి?
1) కేరళ, పశ్చిమ బెంగాల్
2) ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్
3) ఒడిశా, మహారాష్ట్ర
4) ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్
12. మహిళల రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1998 2) 2000
3) 1994 4) 1996
13. ది క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ 1871ను ఏ సంవత్సరంలో తొలగించారు?
1) 1956 2) 1958
3) 1951 4) 1952

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 1 | 3. 3 | 4. 3 |
| 5. 3 | 6. 2 | 7. 4 | 8. 1 |
| 9. 1 | 10. 2 | 11. 4 | 12. 4 |
| 13. 4 | | | |

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ బిట్స్

743. APARD ఎప్పుడు ఏర్పాటయింది?
1. 1954 2. 2002
3. 2004 4. 2005
744. పట్టణాభివృద్ధి కార్యక్రమమైన JNNURM ఎప్పుడు ప్రారంభమైంది?
1. 2004 2. 2005
3. 2006 4. 2008
745. JNNURM కింది వాటిలో ఏ తరహా నగరాల్లో అమలు చేస్తారు?
1. 2001 జనాభా లెక్కల ప్రకారం నాలుగు మిలియన్ల కంటే ఎక్కువ జనాభా ఉన్న ఏడు నగరాలు
2. ఒక మిలియన్ నుంచి నాలుగు మిలియన్ల మధ్య జనాభా గల 28 నగరాలు
3. రాష్ట్ర రాజధానులు, మత ప్రధానమైన, చారిత్రక ప్రాధాన్యం గల, టూరిస్ట్ ప్రాధాన్యం గల 28 నగరాలు
4. పైవన్నీ
746. JNNURM ప్రకారం నీటి సరఫరా, పారిశుద్ధ్యానికి సంబంధించి అన్ని సంస్కరణలను అమలు చేసిన నగరం?
1. విశాఖపట్నం 2. బెంగళూరు
3. చెన్నై 4. జమ్మూ
747. 5,000 నుంచి 20,000 జనాభా గల నగరాల్లో ఏర్పాటు చేసే పట్టణ స్థానిక ప్రభుత్వం?
1. నగర పంచాయతీ
2. మున్సిపల్ కౌన్సిల్
3. టౌన్ ఏరియా కమిటీ
4. పోర్ట్‌ట్రస్ట్
748. ఏపీ మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీ చట్టం ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1. 1995 2. 2005
3. 2007 4. 2008
749. రెండో పాలనా సంస్కరణల సంఘం ఎన్నో నివేదికలో స్థానిక స్వపరిపాలనా సంస్థలపై సూచనలు చేసింది?
1. 4వ నివేదిక 2. 5వ నివేదిక
3. 6వ నివేదిక 4. 7వ నివేదిక
750. కింది వాటిలో 74వ సవరణకు సంబంధించి అంశం కానిది?
1. జిల్లా ప్రణాళికా కమిటీ
2. మెట్రో పాలిటన్ ప్లానింగ్ కమిటీ
3. నగర పంచాయతీ
4. ఏదీకాదు
751. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వంలో అంతర్భాగం అయితే అయిన శాఖల్లో లేనిది ఏది?
1. గ్రామీణాభివృద్ధి శాఖ
2. తాగునీటి సరఫర శాఖ
3. భూ వనరుల శాఖ
4. MGNREGP శాఖ
752. ఎస్సీ/ఎస్టీ (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్) చట్టానికి ముందున్న చట్టం?
1. పౌరహక్కుల రక్షణ చట్టం–1955
2. మానవ హక్కుల చట్టం
3. డొమెస్టిక్ వైలెన్స్ చట్టం
4. మున్సిపల్ చట్టం
753. IRDPని దేశ వ్యాప్తంగా ఎప్పుడు విస్తరించారు?
1. 1978 2. 1979
3. 1980 4. 1981
754. కింది వాటిలో భూ సంస్కరణలకు సంబంధించి కార్యక్రమాలేవి?
1. కంప్యూటరైజేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్
2. స్ట్రెంథనింగ్ ఆఫ్ రెవన్యూ అడ్మినిస్ట్రేషన్ అండ్ అప్‌డేటింగ్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్
3. ప్రభుత్వ బీడు భూములు, భూదాన భూముల కార్యక్రమం
1. 1, 2, 3 2. 1, 2
3. 1 4. ఏదీకాదు
755. జతపరచండి.

| లిస్ట్–ఎ | లిస్ట్–బి |
|---|---|
| ఎ. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన | 1. 2000 |
| బి. స్వర్ణ జయంతి గ్రామ సడక్ యోజన | 2. 1999 |
| సి. MGNREGA | 3. 2006 |
| డి. నేషనల్ సోషల్ అసిస్టెంట్స్ ప్రోగ్రామ్ | 4. 1995 |

1. ఎ–1, బి–2, సి–3, డి–4
2. ఎ–2, బి–1, సి–3, డి–4
3. ఎ–4, బి–1, సి–3, డి–2
4. ఎ–4, బి–2, సి–3, డి–1
756. కింది వాటిలో 73, 74 సవరణ ప్రకరణల ప్రకారం రాష్ట్ర శాసనసభ చట్టం ప్రకారం నిర్ధారించబడే అంశాలు ఏవి?
1. మూడంచెల విధానం
2. డి.పి.సిల ఏర్పాటు
3. రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు
4. అధ్యక్ష స్థానాలకు ఎన్నిక పద్ధతి
1. 1, 2, 3, 4 2. 1, 2, 4
3. 2, 4 4. 1, 4
757. పంచాయతీరాజ్ వ్యవస్థలకు మూలమైన రాజ్యాంగ పరమైన అంశం ఏది?
1. పీఠిక
2. ప్రాథమిక హక్కులు
3. ఆదేశిక హక్కులు
4. 9, 9(ఎ) భాగాలు
758. ఈ కమిషన్ల స్థాయికి సంబంధించి వీటిని గమనించి సరైన జవాబును గుర్తించండి?
ఎ. జాతీయ షెడ్యూల్డ్ కులాలు కమిషన్ ఒక చట్ట సంస్థ
బి. జాతీయ మహిళా కమిషన్ ఒక రాజ్యాంగ సంస్థ
సి. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఒక రాజ్యాంగ సంస్థ
డి. జాతీయ వెనుకబడిన తరుగతుల కమిషన్ ఒక చట్ట సంస్థ
1. ఎ, బి సరైనవి సి, డి తప్పు
2. సి, డి సరైనవి ఎ, బి తప్పు
3. ఎ, సి, డి సరైనవి, బి తప్పు
4. ఎ, బి, డి సరైనవి, సి తప్పు
759. ఏ ప్రధానమంత్రి కాలంలో మండల్ కమిషన్ ఏర్పాటు చేశారు?
1. ఇందిరాగాంధీ
2. మొరార్జీదేశాయ్
3. వీపీ సింగ్
4. పీవీ నరసింహారావు
760. భారత ప్రభుత్వం నియమించిన ఏ కమిషన్/కమిటీ మొదటిసారి వెనుకబడిన తరగతుల్లో 'క్రీమీలేయర్'ను గుర్తించే ప్రాతిపదికలను సూచించింది?
1. మండల్ కమిషన్
2. హవనూర్ కమిషన్
3. జస్టిస్ రామానందం ప్రసాద్ కమిటీ
4. జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ
761. మండల్ కమిషన్ గుర్తించిన వెనుకబడిన కులాల సంఖ్య?
1. 3,743 2. 3,437
3. 3,734 4. 3,434
762. కేంద్ర విద్యా సంస్థల్లో ఇతర వెనుకబడిన తరగతులకు 27 శాతం సీట్లను రిజర్వేషన్‌ను కల్పించడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ చట్టం?
1. 93వ చట్టం
2. 90వ చట్టం
3. 89వ చట్టం 4. 92వ చట్టం
763. సుప్రీంకోర్టు 50 శాతం మించి రిజర్వేషన్‌లు కల్పించరాదని ఎందులో తెలిసింది?
1. ఏఆర్ అంటులే కేసు
2. ఉన్నికృష్ణ కేసు
3. మినర్వామిల్స్ కేసు
4. ఇందిరా సహాని కేసు
764. జాతీయ కమిషన్ అధికరణ 338 కింది ఎవరి కోసం నియమిస్తారు?
1. బీసీలు 2. ఎస్టీలు
3. మైనారిటీలు 4. ఎస్సీలు
765. ఏ రాజ్యాంగ సవరణ ప్రకారం 2020 వరకు రిజర్వేషన్లు పొడగించబడినవి?
1. 77వ సవరణ 2. 98వ సవరణ
3. 95వ సవరణ 4. 84వ సవరణ
766. షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ కుల అధికారాలకు సంబంధించిన అధికరణ?
1. 338 ఎ 2. 340
3. 339 బి 4. 340 ఎ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 743.1 | 744.2 | 745.3 | 746.1 |
| 747.1 | 748.3 | 749.3 | 750.4 |
| 751.4 | 752.1 | 753.3 | 754.1 |
| 755.1 | 756.3 | 757.3 | 758.2 |
| 759.2 | 760.3 | 761.1 | 762.1 |
| 763.1 | 764.4 | 765.3 | 766.1 |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..